ఎంత రుచిగా ఉందో!



మీనా ఒక చిన్నపాప. వాళ్ళ అమ్మానాన్నలతోటీ, నాయనమ్మతోటీ, తమ్ముడురాజుతోటీ కలిసి వాళ్ల పల్లెటూరులో నివసిస్తుంటుంది. మీనాకు ప్రాణస్నేహితురాలు మిట్టు- రామచిలుక. అదికూడా వాళ్ళ ఇంట్లోనే ఉంటుంది.

మీకు తెలిసిన ఏ చిన్నపాపనైనా తీస్కోండి- మీనా చాలా పరకు ఆ పాపలాగానే ఉంటుంది. స్నేహానికి ప్రాణమిస్తుంది; ఎలాంటి ప్రశ్నలు అడగాలన్నా భయపడదు.

మీనా సాహసాల్లో మీరూ పాలుపంచుకోండి. ఆ పాప నవ్వుతుంది; వెక్కిళ్ళుతుంది; ప్రశ్నిస్తుంది; సమస్యల్ని పరిష్కరిస్తుంది- చిన్నపాపలు ఏమేం చేయగలరో అన్నీ చేసి చూపిస్తుంది.

నాటకీకరణ:	రాషెల్ కార్నెగీ
మౌలికభావన:	సీల్ మెక్‌కీ
బొమ్మలపుస్తకానికై సవరణలు:	దీపా బల్సావర్ మరియు దీప్ హరి.
కళాభివృద్ధి, పాత్రల చిత్రణ:	రాం మోహన్
పరిశోధన:	డా.మీరా ఆఫ్ మరియు బంగ్లాదేశ్, భారత్, నేపాల్ మరియు పాకిస్తాన్‌లోని పరిశోధక బృందాలు.
రూపకల్పన:	హ్వ మెహతా, కెల్విన్ లోపెజ్, సవిన్ సతంకర్, మిలింద్ కదమ్.
సృజనాత్మక దిశానిర్దేశం మరియు ప్రాజెక్టు నిర్వహణ:	నూజత్ ఖాజాదీ, యూనిసెఫ్-రోసా.
తెలుగు అనుసరణ:	కొత్తపల్లి బృందం.



మీనా, వాళ్ళ పెంపుడు చిలుక మిట్టు- ఇద్దరూ కలిసి ఒక రోజు ఉదయాన్నే వాళ్ళ బంధువు తారా వాళ్ళింటికి బయలుదేరి పోతున్నారు. దారిలో బస్సు ఒకటి వాళ్ళను దాటుకొని పోయి, కొద్ది దూరంలో కీచుమని ఆగింది.

బస్సులోంచి ఎవరో ఇద్దరు పట్నం మనుషులు దిగటం గమనించింది మీనా. చూడగా వాళ్ళెవరో తండ్రీ కొడుకులలాగా ఉన్నారు. ఇద్దరూ బస్సుదిగి, మీనావాళ్ళ ఊరివైపుకే వస్తున్నారు.





త్వరలోనే పల్లెపిల్లల గుంపాకటి ఈ కొత్తమనుషుల చుట్టూ మూగి, వాళ్లను అనుసరించటం మొదలుపెట్టింది.- చివరికి ముసలాయన మొరటుగా, మర్యాదలేకుండా అరిచి, వాళ్ళందర్నీ తరిమేసేంతవరకూ ఊరేగింపు కొనసాగింది.

తీరామీనా, మిట్టసడుచుకొనిపోయితారావాళ్ళఇల్లుచేరుకునేసరికి, అక్కడతారఏడుస్తూకనిపించింది. తారకుఈమధ్యే18ఏళ్ళువచ్చాయట: ఇక ఆమెకుపెళ్ళిచేసేయాలనినిశ్చయించారట, వాళ్ళఅమ్మానాన్నలు. అప్పుడేఒకసంబంధంవచ్చేసిందికూడానూ- పెళ్లిపిల్లవాడితండ్రిముందుగదిలో కూర్చొని, గట్టిగొంతుతోఏదోఅంటున్నాడు- పరకట్నంగురించి. తారకిఈసంబంధంఅసలుసచ్చలేదు-"వీళ్లుడబ్బుమనుషులు; ఆశపోతులు" అని ఆమెకుబాధగాఉన్నది. 'తనపెళ్ళికోసంపరకట్నంకట్టి, అమ్మానాన్నలుఆర్థికంగాచితికిపోవటం' అన్నదితారకుఅస్సలుఇష్టంకావట్లేదు- కానీఆమెఏం చేయగలదు?



మీనా మెల్లగా, చప్పుడుచేయకుండా కిటికీదగ్గరికివెళ్లి, బయటికితొంగిచూసింది. అక్కడకూర్చునిఉన్నమనిషినిచూసిఆమెఎంతఆశ్చర్యపోయిందో ఊహించుకోండి: పట్నంనుండిపచ్చినములాయన! ఊళ్లోఅందరిసోపీడించుకునేదుకాణదారుకూడా, పెద్దమనిషిమాదిరి- ఆయనప్రక్కనేకూర్చొని ఉన్నాడు. 'వాళ్లిద్దరూ అన్నదమ్ములు' అనిమీనాకుతెలిసింది. ఆమెరటుముసలాయనతోబాటు బస్సుదిగినకుర్రవాడున్నాడే,- ప్రొద్దునమీనా చూసింది- అతనే, కాబోయేపెళ్లికొడుకట!

"మేం ఏమంత అడగటం లేదు" అంటున్నారు, పచ్చిన వాళ్లు- "కేవలం ఒక నైకెలు, కొంచెం డబ్బు- అంతే. ఒకవేళ మీకు అవి ఇవ్వటం చేతకాదంటే, ఈ ఊళ్లో ఇంకా చాలా కుటుంబాలున్నాయి- మా అంత చక్కని సంబంధానికి అంతమాత్రం చెలించేందుకు చాలామంది సంతోషంగా ముందుకు వసారు"



మీనా ఇంటికి వెళ్లి, అమ్మా నాన్నలకూ, నాయనమ్మకూ తను విన్న సంగతులన్నీ చెప్పింది. సంగతి తెలిసాక వాళ్ళందరూ నిర్ఘాంత పోయారు. మీనా తమ్ముడు రాజు అయితే తక్షణం నిర్ణయించుకున్నాడు- 'తను పెద్దయ్యాక వరకట్నం తీసుకోడు' అని. "నా పెళ్లికి మాత్రం నేనుమైసా కూడా కట్నం ఇవ్వను" అన్నది మీనా. "వరకట్నానికి రాం రాం చెప్పండి!" అన్నారు పిల్లలిద్దరూ, వాళ్ల అమ్మా నాన్నలతో. అమ్మానాన్నలు వాళ్ళని చూసుకొని మురిసిపోయారు.

అలోగా మిట్టు చిలుక ఎగురుకుంటూ దుకాణాదారు ఇంటికి పొయింది- అక్కడ ఏం జరుగుతోందో చూసేందుకు. అక్కడ దుకాణాదారు కుటుంబం అంతా కూర్చొని పథకాలు రచిస్తున్నారు- 'తారతో పెళ్లికి ముందు వాళ్ల నాన్నని ఒక సైకిలు కొనిపెటమంటారట. పెళితరాతమోటార్ సెకిల్ ఇపమంటారట!" నిజంగానే ఈ పటుం వాళెవరో చాలా దురాశాపరులు!

"ఇప్పుడు సైకిల్! తర్వాత మోటారు సైకిల్!" అని పాడుకుంటూ ఇంటికి వచ్చింది మిట్టు. అది విని నాయనమ్మ, మీనా కోపంతో రగిలిపోయారు. ఈ ఘోరపు సంగతిని చెప్పటంకోసం మీనా, రాజు ఇద్దరూ తారా వాళ్ళింటికి పరుగెత్తారు.

ఈ సంగతి విన్నాక, తారావాళ్ళ అమ్మానాన్నలు 'పెళ్లి చర్చల్ని ఆపేద్దాం' అని నిర్ణయించారు. ఇలాంటి ఆశపోతుల గురించి ఊళ్లో అందరినీ ముందుగానే హెచ్చరించి పెట్టాలని వాళ్ళు నిశ్చయించుకున్నారు: "ఇలాంటి వాళ్ళకు తమ బిడ్డలకంటేకూడా డబ్బే ప్రధానం!"

మరునాడే ఊళ్ళో అందరినీ సమావేశపరచారు. ఏం జరిగిందో ఊరంతటికీ బాగా వివరించి చెప్పారు. ఊళ్ళో చాలా మందికి వరకట్న నిషేధం గురించి అసలు తెలియదట. "కట్నం ఇచ్చినా, తీసుకున్నా చట్టప్రకారం శిక్ష పడుతుంది" అని ఎవ్వరికీ తెలియదు!

"వరకట్న దురాచారాన్ని తుదముట్టించాలి" అని ఆ సమావేశంలో నిశ్చయించారు. 'ఎవ్వరమూ కట్నం ఇవ్వము; ఎవ్వరమూ కట్నం తీసుకోము' అని అందరూ నిశ్చయించుకుంటే తప్ప, ఈ దురాచారం సమసిపోదు" అన్నది నాయనమ్మ.



మీనా, రాజు మిగిలిన పిల్లలందరికీ తమ కొత్తనినాదాన్ని నేర్పించారు- "పరకట్నానికి రాం రాం!" "పరకట్నానికి రాం రాం!" అని.

మరుసటి రోజున దుకాణాదారు, అతని అన్న, కాబోయే పెళ్ళికొడుకు- ముగ్గురూ ప్రత్యక్షమయ్యారు తారావాళ్ల ఇంట్లో. తారా వాళ్ల నాన్న వాళ్ల కోరికలు ఒక్కదానికి కూడా అంగీకరించలేదు. వాళ్లకు చాలా ఆశ్చర్యం వేసింది. అయితే 'ఊళ్లో ఉన్న మిగతా కుటుంబాలు తమకు కోరినంత వరకట్నం ఇస్తారులే!' అని వాళ్ళు ధీమాగా మాట్లాడారు.

ఊళ్లో ఉన్నప్రతి వాకిలిని వాళ్ళ మొహాల మీదే మూస్తూండటం చూసి, వాళ్లకు మతి పోయినట్లైంది!

... అంతేకాదు; ఊళ్లో ఏ ఒక్కరూ వాళ్ళను తమ ఇంటి గడప తొక్కనివ్వలేదు!



చివరికి, ఊళ్లో ఇల్లిల్లూ తిరిగాక, పెళ్లికొడుకు ఖాళీ చేతుల్తో పట్నానికే పావలసి వచ్చింది- పెళ్ళికూతురూ దొరకలేదు; వరకట్నమూ దొరకలేదు!

Other titles in this series

1. Count Your Chickens
2. Dividing the Mango
3. Will Meena Leave School?
4. Who's Afraid of the Bully?
5. Saving a Life
6. Meena's Three wishes
7. Too Young to Marry
8. Take Care of Girls
9. I Love School
10. It's Got to Be a Boy!
11. A Girls' Story
12. Meena in the City

జనహితంకోరితెలుగీకరించినవారు:

కొత్తపల్లిబృందం,

2-312, న్యామద్దలరోడ్డు,

చెన్నేకొత్తపల్లి, 515 101

అనంతపురంజిల్లా,

ఆంధ్రప్రదేశ్, భారతదేశం.

ఫోను: 08559 240222

E-mail: team@kottapalli.in

ఇతరవివరాలకుసంప్రతించండి:

యూనిసెఫ్ దక్షిణఆసియాప్రాంతీయకార్యాలయం,

పోస్టుబాక్సునెం. 5815, లేఖ్‌నాథ్‌మార్గం,

ఖాట్మండు, నేపాల్.

ఫోను: 977-1-417082

E-mail: nshahzadi@unicef.org
rosa@unicef.org
www.unicef.org